మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ అభ్యర్థులు..

**- మహబూబ్‌నగర్‌లో ఓటు వేసిన చల్లా వంశీచంద్‌రెడ్డి, డీకే అరుణ,**

**- గురుకుంటలో ఓటు హక్కు వినియోగించుకున్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 10గంటల వరకు మందకొడిగానే పోలింగ్ సాగినా అనంతరం పోలింగ్‌శాతం క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహబూబ్‌నగర్ నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకున్న డీకే అరుణ

సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ బూత్ నెంబర్ 113 బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో సతీసమేతంగా ఆశ్లేషారెడ్డితో కలిసి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ బూత్ నెంబర్ 113 బ్రిలియంట్ స్కూల్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. స్థానిక ఓటర్లతో కలిసి క్యూ లైన్‌లో నిలబడి ఓటు వేశారు. అనంతరం ఓటింగ్ సరళిని పరిశీలించారు. సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి నవాబుపేట మండలంలోని గురుకుంటలోని ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన స్థానికులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనా కోరారు.



ఓటు హక్కు వినియోగించుకున్న చల్లా వంశీచంద్‌రెడ్డి దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపి అభ్యర్థి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**కల్వకుర్తి, మే 13 ప్రభాతవార్త:**2024 పార్లమెంట్ ఎన్నికల్లో చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో 37వ పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ స్వగ్రామం చల్లంపల్లి గ్రామంలో, కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా పలువురు నేతలు, పలువురు ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు



కుటుంబసభ్యులతో కలిసిఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్, ఎంపీ రాములు

## ఓటు హక్కు వినియోగిస్తున్న ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**అలంపూర్ మే 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 272 పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న ఆర్ఎస్‌పి



పుల్లూరులో ఓటు వేసిన ఎమ్మెల్యే విజేయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే, విజేయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలంపూర్ శాసన సభ్యులు విజేయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకున్న నేతలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త:**పార్లమెంట్ ఎన్నికలు సోమవారం అట్టహాసంగా అధికారులు నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం తూడుకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ బూత్‌లను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు నడుచుకోవాలని, వికలాంగులు వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన సమయంలో వారికి తగు సహాయ సహకారాలు అందించి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని వారు సూచించారు.



ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు



ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు

## కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన జడ్పీ చైర్‌పర్సన్ సరిత

**అలంపూర్ మే 13 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీచైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య తమ స్వగ్రామమైన మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటును వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



# పోలింగ్ ప్రశాంతం

- మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో 68.40 శాతం, నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో 66.21 శాతం పోలింగ్ నమోదు
- సాయంత్రం 5గంటల వరకే పోలింగ్ అప్‌డేట్..
- తమ నియోజకవర్గాల్లో ఓటు వేసిన ఎంపి అభ్యర్థులు
- సాయంత్రం 6 గం.ల వరకు కొనసాగిన పోలింగ్
- తెరుచుకున్న మద్యం దుకాణాలు
- రెండు స్థానాల్లో క్రాస్ ఓటింగ్ ప్రభావం



మహబూబ్‌నగర్‌లో ఓటు వేసేందుకు క్యూలో నిలబడ్డ ఓటర్లు



కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గం.లకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గం.ల వరకు కొనసాగింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలు మహబూబ్‌నగర్, నాగర్‌ర్నూల్ ఉదయం 10 గం.ల వరకు పోలింగ్ మందకొడిగా సాగిన మధ్యాహ్నం వరకు పుంజుకుంది. జిల్లా రిటర్నింగ్ అధికారులతో పాటు వ్యయ పరిశీలకులు సాధారణ ఎన్నికల అధికారులు ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు పరిశీలించారు. సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళి మొత్తం వెబ్ కాస్టింగ్ చేశారు. వాతావరణశాఖ ముందస్తుగా వర్షసూచన చేసినప్పటికి పలుచోట్ల చిన్నపాటి చినుకులు తప్ప వర్ష ప్రభావం కనిపించలేదు. ఉక్కపోతతో అధికారులు, సిబ్బంది కొంత ఇబ్బంది పడ్డారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం నిబంధనలు ఆదేశాల మేరకు నీటి వసతి, ఓటర్లకు నీడ కల్పించేందుకు టెంట్లు ఏర్పాటు చేశారు. దీంతోపాటు ప్రథమ చికిత్స నిర్వహించేందుకు వైద్యులను, అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. ఇదిలా ఉండగా రెండు పార్లమెంట్ స్థానాల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రయత్నం చేసినట్లు సమాచారం. కాగా ప్రధానంగా బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ ఉన్నది. మహబూబ్‌నగర్‌లో నువ్వా నేనా అనే స్థాయిలో పోటీ ఉన్నట్లు తెలిసింది.

**తెరుచుకున్న మద్యం దుకాణాలు..**

ఉమ్మడి జిల్లాలోని నాలుగు డివిజన్లలో అన్ని మద్యం దుకాణాలు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రెండు రోజులు బంద్‌చేశారు. సోమవారం సాయంత్రం 6 గం.లకు పోలింగ్ ముగిసిన అనంతరం 7 గం.ల తర్వాత వైన్ షాపులు తెరచుకున్నాయి. అయితే గత కొంతకాలంగా బీర్ల కొరత ఉండడంతో మందుబాబుల నిరుత్సాహంగా ఉన్నారు. ఎన్నికల సందర్భంగా శుక్రవారం సాయంత్రం వరకే వైన్ షాపులలో దాదాపు మొత్తం మద్యం నాయకులు తరలించినట్లు తెలిసింది. దీంతో సోమవారం సాయంత్రం మద్యం దుకాణాలు తెరిచినా కూడా స్టాకు లేక వెలవెలబోయాయి.

**సాయంత్రం 5 గం.ల వరకు..**

మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గం.ల వరకు 68.40% నమోదైంది. దేవరకద్ర నియోజకవర్గం 71.90"%, జడ్చర్ల నియోజకవర్గం 72.13%, మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 63.26%, మక్తల్ నియోజకవర్గంలో 67.21%, నారాయణపేట నియోజకవర్గంలో 66.67%, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 72.42% పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గం.ల తర్వాత అతి స్వల్పంగా పోలింగ్ నమోదైంది.

**వెబ్ కాస్టింగ్ పరిశీలన..**

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం, కమాండ్ కంట్రోల్ రూం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా -మిగతా4లో..





ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులకు సాయంచస్తున్న వలంటీర్లు



మహబూబ్‌నగర్‌లో వెబ్ కాస్టింగ్ పరిశీలిస్తున్న కలెక్టర్ రవినాయక్, పరిశీలకులు

## ఎవరెక్కడ ఓటు వేశారంటే..



ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును అధికారులు, ప్రజాప్రతినిధులు వినియోగించుకున్నారు. ఉదయం 9గంటల వరకు కేవలం 9-10శాతం వరకు పోలింగ్ శాతం నమోదైంది. మహబూబ్‌నగర్ జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి రవినాయక్ మహబూబ్‌నగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితన సతీమణితో కలిసి పద్మావతీ కాలనీలోని పోలింగ్ స్టేషన్ 103, ప్రతిభ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో చైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు.



ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

## ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెద్దమందడి మే 13 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని 66వ పోలింగ్ బూత్ లో సోమవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేలాది కుటుంబాలకు కలిశామని ఎక్కడ చూసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు వనపర్తి నియోజకవర్గంలో 60 వేల నుంచి 70 వేల ఓట్ల మెజారిటితో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలవబోతున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని ఆయన అన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తన సతీమణి మహేశ్వరితో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మానిటరింగ్ చేపట్టారు. సోమవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర పాఠశాలలోని 115వ పోలింగ్ కేంద్రానిక ఇచేరుకొని ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం ఏర్పాట్లను అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 7గంటలకు ముందే అనేక మంది ఓటర్ల పోలింగ్ బూత్‌ల వద్దకు తరలివచ్చి క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, 6 గంటల వరకు కేంద్రం లోపల ఉన్న వారికి టోకెన్లు అందించి వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.





ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మహేశ్వరి


## మైలారంలో పోలింగ్‌ను బహిష్కరించిన గ్రామస్తులు..

**- అక్రమ మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలంటూ నిరసన - కేవలం 6ఓట్లు పోలింగ్**



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మాధవి

**అచ్చంపేట, మే 13 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం మైలారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి ముక్తకంఠంతో బహిష్కరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారాలు నిర్వహించడానికి గ్రామానికి వెళ్లిన వివిధ పార్టీల నాయకులను, ఎమ్మెల్యేను అక్రమ మైనింగ్ తవ్వకాలను నిలిపివేస్తేనే ఓటింగ్‌లో పాల్గొంటామని, లేదంటే బహిష్కరిస్తామని హెచ్చరించినప్పటికి ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం వల్ల ఆ గ్రామస్తులు సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనడానికి నిరాకరించారు. గ్రామానికి వచ్చిన ఎన్నికల అధికారులు పోలింగ్‌లో పాల్గొనాలని సూచించినప్పటికి మైనింగ్‌ను నిలిపివేసి, అనుమతులు ఇచ్చిన ఎన్‌ఓసీని రద్దు చేసే వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎట్టకేలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు మైనింగ్ తవ్వకాలపై సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో కేవలం 6 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 179వ పోలింగ్ బూత్‌లో 783 ఓట్లకు గాను 6ఓట్లలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఓటు వినియోగించుకున్నారు. అధికారుల ఒత్తిడి -మిగతా2లో..



ఓటర్ల లేక వెలవెలబోతున్న ఉన్న పోలింగ్ కేంద్రం

## ఓటింగ్ సరళిని పరిశీలించిన తహసిల్దార్...

**ఇటిక్యాల మే 13 ప్రభాతవార్త :** సోమవారం మండల పరిధిలోని 49 పోలింగ్ కేంద్రాలలో పార్లమెంటు ఎన్నికలు కొనసాగుతుండగా మునగాల, ఇటిక్యాల ,మొగిలి రావల్ చెరువు, శివనంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ సరళిని స్థానిక ఆర్ ఐ భీమసెన్ రావుతో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వసతులు ఓటింగ్‌లో పాల్గొనేందుకు వచ్చే ఓటర్ల సరళి పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించారు.ఓటు వేసేందుకు వచ్చే వృద్ధులకు వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలని పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులకు తహసిల్దార్ నరేందర్ సూచిస్తూ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.



## గద్వాల జరీ చీరలు ధరించి ఓటు వేసిన మహిళలు

**గద్వాల ప్రతినిధి మే 13 ప్రభాతవార్త:** గద్వాల చేనేత జరీ చీరలు అనగానే మగువలు ఎంతో మక్కువ చూపుతారు. అలాంటి చీరల ప్రత్యేకతను తెలుపుతూ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ లోను జోగులాంబ గద్వాల జిల్లాలో విధులు నిర్వర్తించే పలువురు మహిళా సిబ్బంది గద్వాల చీరలు ధరించి వాటి ప్రత్యేకతను చాటారు. స్వీపు కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సంతోష్ 8 మంది మహిళలకు ప్రత్యేకంగా నేయించిన గద్వాల చీరలు అందజేయగా సోమవారం వారు వాటిని ధరించి ఎన్నికల విధులు నిర్వహించారు. గద్వాల పురపరిధిలోని జమ్మిచేడు గ్రామంలో ఉన్న మహిళా పోలింగ్ కేంద్రంలో, అలంపూర్ లోని మహిళా పోలింగ్ కేంద్రంలో నలుగురు చొప్పున ఎన్నికల సిబ్బంది గద్వాల చేనేత జరీ చీరలు ధరించి విధులు నిర్వర్తించారు. ఈ చీరల కొంగుపై హెచ్‌ఓపి ఎలక్షన్స్ 2024, జోగులాంబ గద్వాల జిల్లా అని ఆంగ్ల భాషలో అక్షరాలు ముద్రించడం విశేషం. ఈ రెండు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వచ్చిన మహిళా ఓటర్లను చేనేత చీరలు ధరించిన ఎన్నికల సిబ్బంది ఆకట్టుకున్నారు.



## నమ్ముకున్న వారికోసం కడవరకు అండగా ఉంటా..

**వనపర్తి ప్రతినిధి మే 13 ప్రభాతవార్త :** నాయకుడంటే కేవలం ఉపన్యాసాలు,హామీలే కాకుండా తనవారి కోసం ఎంతవరకైనా వెళ్లే వ్యక్తుల్లో ఒకడే మన మేఘన్న,వనపర్తి పట్టణం 31వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ అంతిమ సంస్కరణలలో పాల్గొని ఎమ్మెల్యే పాడేమోసారు,కడసారి నివాళులు అర్పిస్తూ కన్నీటి దారులతో మట్టి వేసి తన కుటుంబంలో వ్యక్తి మరణిస్తే ఏ విధంగా సంస్కరణలు చేస్తామో అదే తరహాలో ఎమ్మెల్యే దగ్గరుండి రాధాకృష్ణ అంతిమ సంస్కరణను పూర్తి చేశారు. రాధాకృష్ణ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండదండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ అంతిమయాత్రలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ శ్రీనివాస్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు లక్ష్మి రవి యాదవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## జోగులాంబ జిల్లాలో ప్రశాంతంగా పార్లమెంట్ పోలింగ్..

**గద్వాలలో 72.71 శాతం,అలంపూర్‌లో 71 శాతం పోలింగ్:జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల ప్రతినిధి మే 13 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సోమవారం సాయంత్రం 5:00 గంటల వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బి.ఎం సంతోష్ తెలిపారు. సాయంత్రం ఐదు గంటల వరకు గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 72.71 శాతం అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 71 శాతం పోలింగ్ జరిగినట్లు చెప్పారు.సాయంత్రం 6:00 గంటలలోపు పోలింగ్ కేంద్రం క్యూ లైన్ లో ఉన్నవారందరికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం ఉన్నందున పోలింగ్ శాతం మరికొంత పెరిగే అవకాశం ఉందన్నారు.పోలింగ్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల అధికారులు,సిబ్బంది ఉదయం నుంచి తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## అచ్చంపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్...

**అచ్చంపేట, మే 13 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ అచ్చంపేట నియోజకవర్గంలో ప్రశాంతంగా కొనసాగింది. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ, ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీఆర్ఎస్ నేత శ్రీకాంత్ భీమాలు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ నియోజకవర్గంలోని అచ్చంపేట, వంగూరు, చారకొండ, ఉప్పునుంతల, లింగాల, బల్మూర్, పదర మండలాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అచ్చంపేటలో 5.30 గంటల వరకు 62 శాతం, వంగూరు మండలంలో 72.86 శాతం, చారకొండ 69.36 శాతంగా నమోదైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లను చేపట్టారు.






## మైలారంలో పోలింగ్‌ను బహిష్కరించిన గ్రామస్తులు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మేరకు 6 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అచ్చంపేట ఆర్డీఓ మాధవి మైలారం గ్రామానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పినప్పటికి గ్రామస్తులు మైనింగ్ తవ్వకాలను నిలిపివేసే వరకు ఓటింగ్‌లో పాల్గొనమని మొండికేసి తేల్చిచెప్పారు. లిఖిత పూర్వకంగా మైనింగ్ తవ్వకాలను నిలిపివేస్తామని రాసిస్తే పోలింగ్‌లో పాల్గొంటామని సూచించిన గ్రామస్తులకు ఆర్డీఓ మాధవి లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వకపోవడంతో ఓటర్లు పోలింగ్ పాల్గొనలేదు. అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్ భారీ బందోబస్తు నిర్వహించగా ఎఎస్పీ రామేశ్వర్ మైలారం గ్రామానికి చేరుకొని ఓటర్లతో సంప్రదింపులు జరిపిన ఓటర్ల నిర్ణయం మారలేదు. మైలారంలో జరుగుతున్న మైనింగ్ వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విన్నవించినప్పటికి గ్రామస్తుల గోడును పట్టించుకోకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామస్తులు వివరించారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి మే 13 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో గల కొత్తకోట నందు గల జడ్పీహెచ్ఎస్ స్కూల్ పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలోని స్కూలు నందు ఘణపురం మండలం లోని సోలిపూర్ గ్రామం లో గల హైస్కూల్ ,వనపర్తి పట్టణము నందు గల బాలికల హై స్కూల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు చర్యలు సూచనలు సలహాలు చేశారు.అలాగే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అన్నారు.





# నిర్ణీత సమయానికి ప్రారంభమైన పోలింగ్ : జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి మే 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ సెగ్మెంట్లలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. ఉదయం 7 గంటలకు ముందే అనేక మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి, క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం.సంతోష్ సైతం ఉదయం వెళలోనే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక వేణుకాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రము 215 కు చేరుకుని, తన ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఉదయం వర్షం కురిసినప్పటికి ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున ప్రజలు, యువకులు ఎక్కువ శాతంలో ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. జిల్లాలో 594 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, గద్వాలలో 34 సెగ్మెంట్లలో అలంపూరులో 31 సెగ్మెంట్లలను ఏర్పాటు చేసి అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నాలుగు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు మురాయించినప్పటికి వెంటనే మార్పు చేసి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన యూత్ మోడల్ పోలింగ్ సెంటర్‌ను, జమ్మిచెడ్‌లోని మహిళల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. పోలింగు కేంద్రంలోని మహిళా పోలింగు సిబ్బందికి గద్వాల ప్రాముఖ్యతను తెలియపరిచే విధంగా ప్రత్యేక ఆకర్షణగా గద్వాల పట్టు చీరలను అందజేశారు. ఉదయం 5.30 గంటలకే జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని మాక్ పోలింగ్, పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా సిబ్బందితో కలిసి పరిశీలించారు.







ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధులు, వికలాంగులు, యువత, యువకులు

## ఎన్నికలంటే లీడర్లకు డబ్బే డబ్బు..

### గెలుపు కోసం పోటాపోటీగా డబ్బులు పంపిణీ.. కొంతమంది లీడర్లు మామ అనేశారు

**గోపాలపేట మే 13 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల్లో మా పార్టీ విజయం సాధించాలన్న సంకల్పంతో గెలుపు కోసం పలు పార్టీలు పోటాపోటీడా డబ్బులను పంపిణీ చేశారు. ఇది ఇలా ఉండగా ఒక పార్టీ లీడర్లు ప్రతి ఇంటికి ప్రతి ఓటర్‌కు డబ్బులు పంపిణీ చేస్తున్నామంటూ ముఖ్యనేతకు కబురు చేరవేస్తూ పంపిణీ చేస్తున్నట్లు మామా అనిపించి డబ్బులను మింగేశారు. గోపాటపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు నేడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల కోసం తమ పార్టీ గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఓటుకు రూ.300 వీరే కాకుండా మరొక బీఆర్ఎస్ లీడర్లు ఓటురు రూ.200చొప్పున ఇంట్లో ఎంతమంది ఓటర్లు ఉంటే అంతమందికి డబ్బులు పంచుతామని ముఖ్య నేతలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. కాగా మండల కేంద్రానికి ఎన్ని కాలనీలో ఉన్నాయో ఎంతమంది ఓటర్లు ఉన్నారు. ఆ కాలనీ నెంబర్లు సహాయంతో లీడర్లు ముఖ్య నేత నుంచి లక్షల రూపాయలు గోపాలపేట మండల కేంద్రానికి తరలించారు. నేడు 13న ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ఉందని ఆదివారం రాత్రి 11 గంటలనుండి మధ్య రాత్రి వరకు ప్రతి కాలనీలలో కొంతమంది ఓటర్లకు డబ్బులు పంచారు. ఇది ఇలా ఉండగా కొంతమంది లీడర్లు కొంతమంది తెలిసిన వారి ఇండ్లకు మాత్రమే ఓటర్‌కు 300 కాదండోయ్ ఇంటికి 200 మాత్రమే పంపిణీ చేసి మిగతా డబ్బంతా స్వాహా చేశారంటూ తెల్లవారుజామునే ప్రజలలో చర్చలు మొదలయ్యాయి. ప్రజల సొమ్ము పరులపాలంటూ అనేది ఊరికే కాదండోయ్ మన లీడర్లు ఇలా ఎన్నికలు వస్తే చాలు డబ్బు సంపాదించి పెద్దోళ్ల అవుతున్నారండోయ్.

## మూలమల్లలో మోరాయించిన ఈవీఎంలు అధికారుల హైరానా..!

**ఆత్మకూర్ మే 13 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొనసాగుతున్న పోలింగ్ సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకే ఈవీఎం మోరాయించడంతో అధికారులు నానాదంతాలు పడ్డారు. ఉదయం పూట వాతావరణం చల్లగా ఉన్న నేపథ్యంలో గ్రామంలోని ఓటర్లు పెద్ద ఎత్తున ఈ పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నారు. గ్రామంలోని 106వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం గంటపాటు మోరాయించడంతో క్యూలో నిలబడ్డ ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు గంట తర్వాత అధికారులు మోరాయించిన ఈవీఎం స్థానంలో టెక్నికల్ అధికారులు ప్రిపేర్ చేసి అమర్చడంతో పోలింగ్ యధావిధిగా కొనసాగింది. పోలింగ్ సందర్భంగా మండలంలోని మూలమల్ల జురాల మొట్నంపల్లి రేచింతల తదితర గ్రామాలలో ఆత్మకూర్ సీఐ మహేశ్ కుమార్ ఎస్ఐ నరేష్ పోలిస్ బందోబస్తులు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పెట్రోలింగ్ నిర్వహించారు.



మూలమల్ల గ్రామంలో ఈవీఎం మోరాయించడంతో క్యూలో నిలబడ్డ ఓటర్లు

## అమరచింతలో ఈవీఎం రెండు గంటలు మోరాయింపు

### ఓటర్లు రెండు గుంటలు పడిగాపులు

**అమరచింత మే 13 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా అమరచింత మున్సిపల్ కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో 228 పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలో తలెత్తిన టెక్నికల్ కారణంగా ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన మహిళలు, పురుషులు రెండు గంటలు పడిగాపులు కాచారు. ఎన్నికల అధికారులు ఈవీఎంలో లోపాలను సరిచేయడానికి ప్రయత్నించిన సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎన్నిక అధికారులు హుటాహుటిన పాత ఈవీఎం స్థానంలో ఎన్నికల అధికారులు కొత్త ఈవీఎంలు ఏర్పాటు చేసిన అనంతరం ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన వారు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అదే పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఇబ్బంది పడ్డారు. తక్షణమే సీసీ కెమెరాలో ఉన్న లోపాలను సరిచేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అమరచింతలో ఈవీఎం మోరాయించడంతో 228 పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు..

**రేవల్లి మే 13 ప్రభాతవార్త:** పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం రోజు రేవల్లి మండల పరిధిలోని గ్రామంలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాలలో క్యూలైన్ ఓటర్లు తీశారు. మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఉన్న పోలింగ్ బూత్ లలో పార్లమెంటు ఎన్నికలు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ముగిసినవి అని తాసిల్దార్ లక్ష్మీదేవి తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు కూడా ఎండ వేడికి తట్టుకుని సమన్వయంతో లైన్‌లో నిల్చుని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. వికలాంగులకు అధికారులు, వృద్ధులకు ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు. చక్రాల కుర్చీ సమకూర్చి వారిని ఓటు వేసే అవకాశం కల్పించారు. అనారోగ్యంతో ఉన్న వారిని ఇబ్బంది పడకుండా తగు సౌకర్యాలు కల్పించారు.



వృద్ధులను తీసుకెళుతున్న పంచాయితీ సిబ్బంది



రేవల్లి పోలింగ్ బూత్‌లో బారులు తీరిన ఓటర్లు

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు..

**మాగనూరు,మే 13 ప్రభాతవార్త :** మాగనూరు మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం వర్షం కారణంగా ఓటింగ్ ప్రక్రియ కొంత ఆలస్యంగా ప్రారంభమైనప్పటికి అన్ని విధాలా సౌకర్యాలు ఓటర్లకు కలిగించడం జరిగింది. కొన్ని గ్రామాలలో వర్ష ప్రభావం కారణంగా వికలాంగులకు కొంత ఇబ్బంది కలిగిప్పటికి కూడా అక్కడ ఉన్న సిబ్బంది మరింత చొరవ తీసుకుని వారిని ఓటుహక్కు వినియోగించుకునేలా చేయడం జరిగింది. నాలుగు పోలింగ్ స్టేషన్‌లలో మొత్తం ఓట్లు 2931 గాను పోలింగ్ అయినటువంటి ఓట్ల జాబితా 2149గా 73 శాతం పోలింగ్ జరిగింది. ఓటింగ్ ప్రశాంతంగా ముగిసేలా అడిషనల్ కలెక్టర్ మయాంక్ అగర్వాల్ పర్యవేక్షించారు. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి అధికారులు అన్ని విధాలా ప్రయత్నించినప్పటికి ఓటింగ్ శాతం కొన్ని గ్రామాలలో బాగా పెరిగినప్పటికి కూడా మరికొన్ని గ్రామాలలో ఓటింగ్ శాతం ఇంచుమించు 70 శాతానికి ఉన్నట్లుగా తెలిసింది. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువకులు ఈ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు సంతోషపడ్డారు. ప్రజాస్వామ్యంలో తాము కూడా భాగస్వామ్యం అయినందుకు దేశంలో ప్రజాస్వామ్య పాలనలో భాగంగా భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును వినియోగించుకున్నందుకు సంతోషపడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా పోలీస్ సిబ్బంది, అధికారులు సహకరించడంతో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.



ఓటుహక్కు వినియోగించుకుంటున్న యువత



ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ మయాంక్ అగర్వాల్

## నిర్మానుషంగా వనపర్తి పట్టణం



**వనపర్తి ప్రతినిధి మే 13 ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణంలో నివాసితులు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఓట్ల కోసం వెళ్ళటంతో రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారిపోయాయి.

## కొండేరులో ఓటు హక్కు వినియోగించుకున్న సేవాదళం ట్రస్ట్ చైర్మన్ దంపతులు..

**ఇటిక్యాల మే 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని పోలింగ్ బూత్‌లో అదే గ్రామానికి చెందిన శంకమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమ నాద్రి దంపతులు వారి ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యా ప్రభుత్వాలను ఎన్నుకోవాలని కోరారు.



## గద్వాలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఏడుగురు ట్రాన్స్‌జెండర్స్




**గద్వాల ప్రతినిధి మే 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం, గద్వాల సెగ్మెంట్ వేణు కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలోని సోమవారం ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏడుగురు ట్రాన్స్జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్స్ పల్లవి మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడంతో మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.


## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు ఎస్పీ



**ఉప్పునుంతల,మే 13 ప్రభాతవార్త :** సాధారణ పార్లమెంట్ ఎన్నికల సరళిని పరిశీలించేందుకు జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ మండలంలో పర్యటించారు. మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళిని ఎస్సై లెనిన్ అడిగి తెలుసుకున్నారు. మండలంలోని కంసాన్‌పల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని కంసాన్‌పల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్‌తో పాటు స్థానిక ఎస్సై లెనిన్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి తన ఓటు హక్కును వినియోంగించుకున్న హర్షిత భట్ ..

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13, ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకర్గ కేంద్రానికి చెందిన రఘుప్రసన్న భట్ కూతురు హర్షిత భట్ తొలిసారి తన ఓటు హక్కును వినియోంగిచున్నారు. తనకు 18ఏండ్లు నిండిన సందర్భంగా తొలిసారి ఓటరుగా నమోదు చేసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు హర్షిత భట్ తెలిపారు. కుల,మత,వర్గం, ప్రాంతం భేదం లేకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినయోగించుకుకొని సమర్థులైన నాయకులను ఎంచుకోవాలని కోరారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



ఓటు హక్కును వినియోగించుకున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

**గోపాల్‌పేట మే 13 ప్రభాతవార్త:** ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం సొంత గ్రామంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల డా.చిన్నారెడ్డి తన అమూల్యమైన ఓటును వేసుకున్నారు. అదే విధంగా ఏఐసీసీ కాంగ్రెస్ యూత్ రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యారెడ్డి కూడా తన సొంత గ్రామమైన తిరుమలాపురం గ్రామంలో తన ఓటు ను వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కెటిదొడ్డి, మే 13 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో బూత్ నంబర్ 77, 78లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె. విష్ణుచిత్తుడు, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిల్లి శ్రీనివాసులు, ముంత మహదేవ్, వీరన్న, తోకమరెప్ప, యునూస్, నర్సింహులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే



**ఇటిక్యాల,మే13 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలు కొనసాగుతుండగా మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంపి మంద జగన్నాథం, ఆయన తనయుడు మంద శ్రీనాథ్, అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి వారి ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**ఇటిక్యాల,మే 13 ప్రభాతవార్త:** సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల గ్రామాలలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు నాగం కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి వారి సొంత గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలోని పోలింగ్ బూత్‌లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ పట్టణంలోని హరిజనవాడ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇటిక్యాల మండలం కొండేరు గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంపి మంద జగన్నాథం, ఆయన తనయుడు మంద శ్రీనాథ్, అలాగే ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతేకాక మునగాల గ్రామ పోలింగ్ కేంద్రంలో జడ్పీటిసి హనుమంతురెడ్డి, షేక్‌పల్లి గ్రామంలో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



పోలింగ్ కేంద్రాలకు వీల్‌చైర్ వృద్ధులను తరలిస్తున్న సిబ్బంది

**ఉప్పునుంతల,మే 13 ప్రభాతవార్త :** సాధారణ పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంంగా ముగిశాయి. మండలంలో ఉదయం 7 గం.లకు ప్రారంభమైన పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు కట్ట సుధాకర్‌రెడ్డి ఆయన స్వగ్రామమైన ఉప్పునుంతలలో ఓటు హక్కును వినియోగించుకోగా, ఎంపిపి అరుణ నరసింహారెడ్డి తమ ఓటు హక్కును స్వగ్రామమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ పరిధిలోని శివారు గ్రామమైన గట్టుకాడిపల్లిలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన వీల్‌చైర్‌లో సిబ్బంది వృద్ధులను కేంద్రాల వద్ద తీసుకెళ్లిఓటు వేయించారు. మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 68లో కొంతసేపు ఈవిఎం మొరాయించిందని పోలింగ్ సిబ్బంది వివరించారు. మామిళ్లపలిలలో ఈవిఎం మొరాయించడంతో వెంటనే స్పందించిన రూట్ ఆఫీసర్ సందీప్‌రెడ్డి వెంటనే బాగు చేయించి పోలింగ్‌ను ప్రారంభించారు. మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉప్పునుంతల ఎస్సై లెనిన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో అధికారులు, పార్టీల నేతలు ఊపిరి పీల్చుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు కట్ట సుధాకర్‌రెడ్డి, ఎంపిపి అరుణా నరసింహారెడ్డి

# భూత్పూర్‌లో పోలింగ్ ప్రశాంతం

### -75.8 శాతం పోలింగ్

**భూత్పూర్,మే 13,ప్రభాతవార్త:** సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల లో ప్రశాంతంగా ముగిసింది.సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత 75.8శాతం పోలింగ్ జరిగినట్లు మండల ఎన్నికల అధికారి తెలిపారు. ఇందులో పట్టణంలో 72.36శాతం కాగా మొత్తం భూత్పూర్ మండలంలో పోలింగ్ శాతం 75.8శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలోమిగిలిన మండలాల్ని పరిశీలిస్తేదేవరకద్ర-72.98శాతం,కొత్తకోట-69.55శాతం,కౌకుంట్ల-69.50శాతం,మదనాపురం-73.65శాతం,భూత్పూర్-72.73శాతం,మూసాపేట-71.15శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారుల తెలిపారు.చాలా చోట్ల పోలింగ్ మందకొడిగా సాగినప్పటికి పోలింగ్ ఆరంభమైన రెండు గంటల వరకు కేవలం 30-40శాతం మాత్రమే పోలింగ్ జరిగినట్లు అధికారులు తెల్పుతున్నారు. మధ్యాహ్నం మండుటుండల్ని సైతం లెక్కచేయకుండా ఓటర్ల ప్రతి పోలింగ్ బూత్ వద్ద బారులు తీరి కన్పించారు.ముఖ్యంగా భూత్పూర్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్,ప్రాథమిక,అమిస్తాపూర్ హరిజనవాడ పాఠశాలల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు గుంపులు గుంపులుగా వచ్చి బారులు తీరి నిల్చుండడం కన్పించింది,మధ్యాహ్నం మూడు గంటల వరకు కేవలం 51.76శాతం పోలింగ్ కాగా,చివరి మూడు గంటల్లో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి మొత్తం 75.8శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.



పోలింగ్ బూత్ వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన జనం

# బాలానగర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



ఓటు హక్కును వినియోగించుకుంటున్న ప్రజలు

**బాలానగర్,మే 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాలానగర్ మండలంలో ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. సోమవారం ఈ మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు ఎన్నికల ఇంఛార్జి డిటిసి, డీఎస్పీ నర్సింలు, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బాలానగర్, పెద్దరేవల్లి, గౌతాపూర్, మొదంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. బాలానగర్ మండల కేంద్రంలోని 81వ పోలింగ్ బూత్‌లో వివి ప్యాట్‌ల కొద్దిసేపు మొరాయించడంతో ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశారు. బాలానగర్ గ్రామంలో సంబంధిత సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు ముందస్తుగా ఓటర్ల స్లిప్పులు ఇవ్వక పోవడంతో సమయం వృధా అవుతుందని పలువురు ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని బాలానగర్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను తనిఖీ చేయడానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ ఓటర్ స్లిప్పులను ఇక్కడే ఉన్న తమ సిబ్బంది అందిస్తారని వాటిని తీసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మండ లంలోని గ్రామాలలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని బాలానగర్ ఎస్సై తిరుపాజీ వెల్లడించారు. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి కనబర్చారు. అధికారులు అందించిన సమాచారం ప్రకారం బాలానగర్ మండలంలో ఇప్పటివరకు సుమారు 75 శాతానికి పైగా ఓటింగ్ నమోదు అయిందని వెల్లడించారు. మండలంలో అన్ని గ్రామాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న అధికారులు

# కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు

### -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, మే 13 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా నిలిచిన ఓటర్లకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో పోలింగ్ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కష్టపడి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరించి ఓటర్లను చైతన్యపరిచిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించినట్లు పార్లమెంట్ ఎన్నికల నాగర్‌కర్నూల్ అభ్యర్థి మల్లు రవిని మంచి మెజార్టీతో ప్రజలు మద్దతు ఇచ్చారని,ఉదయం నుంచి అన్ని మండలాల్లోని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలవద్ద ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి ఓటు వేసినట్లు వారిని చూస్తే అర్థమైందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, పార్లమెంట్ ఇన్‌చార్జి ఇందిర శోభన్, మాజీ సర్పంచ్‌బృంగి ఆనంద్‌కుమార్,పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# వీపనగండ్ల మండలంలో 65 శాతం పోలింగ్

**వీపనగండ్ల మే 13 ప్రభాతవార్త:** 18వ లోక్ సభ ఎన్నికల పోలింగ్ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని వీపనగండ్ల మండలంలో సోమవారం నాడు ప్రశాంతంగా జరిగింది మొత్తం 14 గ్రామపంచాయతీలలో ఉండగా వాటిలో ఓటింగ్ సరళి పరిశీలన చేస్తే 65 శాతం ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు మొత్తం 29 పోలింగ్ బూతులను గాను మొత్తం మండలంలో 23,938 ఓటర్లకు గాను పోలింగ్ 15664 ఓట్లు ఉపయోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఇదిలా ఉంటే ఎన్నికల పరిశీలన వనపర్తి డి.ఎస్.పి ఎస్ డి రత్నం పరిశీలించారు వీపనగండ్ల మండల కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ ఆయన 3 గంటల సందర్భంలో సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా ఆవాంఛనియ సంఘటనలు జరగలేదని పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ఆయన తెలిపారు గ్రామాలలో వృద్ధులు వికలాంగులు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవడం జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.



వీపనగండ్లలో పోలింగ్ బూతులను పరిశీలించిన డిఎస్పీ



గోపాలపేటలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లు

## ప్రశాంతంగా పోలింగ్

**గోపాలపేట మే 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు గోపాలపేట మండలంలో ప్రశాంతంగా ముగిశాయి.గోపాలపేట మండలంలో పార్లమెంట్ ఎన్నికలు వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు.గోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఆరోగ్య కేంద్రం వారు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు పాటించారు.అదేవిధంగా ఇరు పార్టీ మధ్య ఎలాంటి అవాంఛనీయాల సంఘటన జరగకుండా భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది ఉదయంఏడు గంటలకు ప్రారంభంమైన ఓటింగ్ సాయంత్రం 6:00 ముగిసేసరికి గోపాలపేట మండలంలో 64 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.వికలాంగులు వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకుంటున్న మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి మే13 ప్రభాతవార్త :** ఓటు హక్కు వినియోగించుకుంటున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ 119 జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు వినియోగించుకున్నారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి

**పెబ్బేరు మే 13 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని 204,206 పోలింగ్ కేంద్రాలను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు మండలంలో జరిగిని ఎన్నికల సరళిని కాంగ్రెస్ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,నాయకులు రంజిత్ కుమార్,యుగేందర్ రెడ్డి,శివసాయి,రాజు తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్పీ




**వనపర్తి ప్రతినిధి మే13 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం మర్రికుంటలోని 165వ పోలింగ్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వజ్రాయుధం అని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకరించాలని కోరారు.

## ఓటు వేసిన వంశీచంద్‌రెడ్డి దంపతులు



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 13 ప్రభాత వార్త:** మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలోని టిటి గుట్ట శ్రీశ్రీశ్రీ స్వయం భూ తిరుమలనాథ స్వామి దేవాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీచర్స్ కాలనీలోని బూత్ నం. 113 బ్రిటియంట్ గ్రామర్ హైస్కూల్‌లో సతీసమేతంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని ద్విచక్ర వాహనంపై వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మనదేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య విలువల ను కాపాడే విధంగా ప్రతి ఓటరు పండగలా భావించి తమ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజలు ప్రజాస్వ మ్య స్ఫూర్తితో కొనసాగే విధంగా రాజ్యాంగ పునాదులు మరింత పటిష్టత కోసం సంక్షేమం, అభివృద్ధి ఫలాలనుఅందిస్తున్న రాష్ట్ర సుపరిపాలనను ఆశీర్వదించేలా పాలమూరు ప్రజల ప్రగతికోసం బాధ్య తతో భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ఆకాంక్షించిపోలింగ్ కేంద్రాలకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆత్మకూరు మండలంలో 72 శాతం పోలింగ్

**ఆత్మకూరు మే13 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన ఎన్నికల్లో ఆత్మకూరు మండలంలో 72.73 శాతం పోలింగ్ నమోదైనట్లుగా ఎన్నికల అధికారి సి రాజు తెలిపారు మండలంలోని 13 గ్రామాలకు గాను జరిగిన ఎన్నికల్లో 31 పది ఓట్లు గాను 72.73 శాతం పోలింగ్ జరిగిందని మండలంలోని జూరాల గ్రామంలో కొద్దిపాటి ఘర్షణలు మినహా ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లుగా ఆయన తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సోమవారం రోజు ఆత్మకూరు సీఐ ఎస్ఐ మండలంలోని వివిధ గ్రామలలో విస్తృతంగా పర్యటించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పానుగల్‌లో 63.41శాతం పోలింగ్:** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది మండల వ్యాప్తంగా 63.41 శాతం పోలింగ్ జరిగినట్లు వారు తెలిపారు. ఇలాంటి చేతుల మధుర సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు ఉదయం 6గంటలకు ప్రారంభమైన పోలింగ్ వాతావరణం సహకరించడంతో మందకోడిగా సాగింది.సాయంత్రం లోపు 63 శాతం పూర్తయింది.వలస ఓట్లపై ఏ పార్టీ దృష్టి కేంద్రీకరించకపోవడంతో పోలింగ్ శాతం తగ్గింది అని విశ్లేషకులు సమాచారం.

## ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ ఎన్నికలు



ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్‌లో నిలబడిన ఓటర్లు

**శ్రీరంగాపురం మే 13 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది .గడువు సమయానికి క్యూలైన్లలో ఉన్న వారందరికి అధికారులు ఓటింగ్‌కు అవకాశం కల్పించారు.కాగా సాయంత్రం 6 గంటలసమయానికి పోలింగ్64.54 శాతంగా నమోదయిందని ఎన్నికల సెక్షన్ ఆఫీసర్ వెల్లడించడం జరిగింది వికలాంగులు,వృద్ధులు పోలింగ్ కేంద్రాలలో బారులుతీరి తమఓటు హక్కును వినియోగించుకున్నాయి. సాయంత్రం మండలకేంద్రానికి వచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను కలిసి మండలంలోని జరిగిని పోలింగ్ నమోదు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.



**ఇటిక్యాల,మే 13 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని 594 పోలింగ్ కేంద్రాలలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఇటిక్యాల మండలంలోని 49 పోలింగ్ కేంద్రాలలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.పోలింగ్ సరళిని సంబంధిత ఎన్నికల అధికారులు పర్య వేక్షించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని 594 పోలింగ్ కేంద్రాలలో జరిగిన ఓటింగ్ సరళిని ఎన్నికల అధికారులు ప్రతిరెండు గంటలకు ఒకసారి పోలైన శాతాన్ని లెక్కించగా ఉదయం 9 గం.లకు అలం పూర్‌లో 9.23%,గద్వాలలో 9.42%, 11 గం.లకు అలంపూర్‌లో 29.53%, గద్వాలల 30.46%,ఒంటి గంటకు అలంపూర్‌లో 51.11%,గద్వాలలో 50.45%,3గం.లకు అలంపూర్‌లో 64.39%,గద్వాలలో 63.04%,5 గం.లకుఅలంపూర్‌లో 72.71%, గద్వాలలో 71% పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ బిఎం సంతోష్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**బిజినేపల్లి,మే 13 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం మండలంలో 64 శాతం పోలింగ్ బూతుల్లో ఆయా గ్రామాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాల వారిగా మొత్తం మండలంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తే అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు చోటు చేసుకున్నారు. బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల మద్దతుదారులు తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తూ కనిపించారు.ఎస్సై నాగశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పోలింగ్ బూతులను సిఆర్పీఎఫ్ బలగాలతో పర్యవేక్షించారు. పోలింగ్ బూత్‌ల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ఎలాంటి సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. తహసిల్దార్ శ్రీరాములు మండలంలోని ఆయా పోలింగ్‌బూత్‌లను పరిశీలించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ గిరికుమార్ ఆధ్వర్యంలో ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక బలగాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల వద్ద శాంతి భద్రత చర్యలు చేపట్టారు.



ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు

# కాంగ్రెస్-టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

### జూరాల గ్రామంలో ఉద్రిక్తత

**ఆత్మకూర్ మే 13, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని జురాల గ్రామంలో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సోమవారం ఉదయం గ్రామంలోని పోలింగ్ బూత్ వద్దకు టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓటర్లను అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తమ వాహనాలలో తరలిస్తున్న దృశ్యాన్ని అడ్డుకోవడంతో గొడవ ప్రారంభమైంది. దీంతో ఇరు వర్గాల నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు తోపులాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇరువురి వ్యక్తులకు తోపులాటలో చేతి వేలికి గాయం కాగా తీవ్రంగా రక్తస్రావం అయింది. ఈ నేపథ్యంలో గ్రామంలోని పలువురు యువకులు, పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలను వెంటనే ఆసుపత్రికి తరలించారు. గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు కొనసాగించారంటూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెంటనే ఆత్మకూర్ పోలిస్ స్టేషన్ కు పెద్ద ఎత్తున చేరుకున్నారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు సైతం తమ కార్యకర్తలపైనే కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. దీంతో ఒక్కసారిగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆవరణలోనే కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులుమధ్య ఘర్షణ వాతావరణం చేలరేగుతుందన్న అనుమానంతో ఆత్మకూరు ఎస్సై నరేష్ పోలిసు బందోబస్తు ద్వారా నిర్వర్గాలను అక్కడి నుండి చేదరగొట్టారు. అనంతరం కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీ లో చెందిననాయకుల ఇరువురిఫిర్యాదుమేరకు దరఖాస్తులను స్వీకరించామనిఎన్నికల అనంతరం విచారణ నిర్వహించి కేసులునమోదుచేయునట్లుగాఆత్మకూరుఎస్సై తెలిపారు.


ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు గుమి కూడిన దృశ్యం

## ప్రశాంతంగా పోలింగ్


కానాయపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే రావుల

**కొత్తకోట మే 13 ప్రభాతవార్త:** కొత్తకోట మండలంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొత్తకోట మండలంలో మొత్తం ఓటింగ్ శాతం 71.55 నమోదు అయినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో దగ్గర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతచర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలలో దగ్గర ఎలాంటి అవంచిత సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తం 23 గ్రామపంచాయతీలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొత్తకోట పట్టణ కేంద్రంతో పాటు పలు గ్రామాల పోలింగ్ స్టేషన్లను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అదే విదంగా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి 259బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



**లింగాల, మే 13 ప్రభాతవార్త:** మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండలంలో 30,904 ఓటర్లు ఉండగా 60శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళి తక్కువ వాతావరణం అనుకూలించగా ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు, ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. ఓటు హక్కును వినియోగించు కోవడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులను ఓటు హక్కును వినియోగించు కునేలా కృషి చేశారు. ఇదిలా ఉండగా పోలింగ్ సరళిని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్, బిఆర్ఎస్ పార్లమెంట్ తరపున మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పరిశీలించారు.


పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ శ్రేణులతో పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి

**వెల్దండ, మే 13 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు మండలంలోని 39 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాలు రాఘాయిపల్లి, వెల్దండలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి రాఘాయిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ రవి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. వెల్దండ మండల కేంద్రంలో 73.81 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.



**చిన్నచింతకుంట, మే 13 ప్రభాతవార్త :** మండలంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో 36 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ స్టేషన్‌లకు చేరుకున్నారు. క్యూలైన్ లో నిలబడి ఓట్లు వేశారు. ఉదయం నుంచి నిలకడగా ఓటింగ్ సరళి కొనసాగింది. కొన్ని పోలింగ్ కేంద్రాలలో 12 గం.ల తర్వాత నిదానంగా ఓటర్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. వయోవృద్ధులకు, వికలాంగుకు వీల్‌చైర్ లో పోలింగ్ కేంద్రం వద్దకు గ్రామ పంచాయతీ సిబ్బంది తీసుకెళ్లారు. దమగ్నాపూర్‌లో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సీతదయాకర్‌రెడ్డి ఓటుహక్కును వినియోగించుకున్నారు. వడ్డెమాన్ పోలింగ్ కేంద్రంతో పాటు ఆయా పోలింగ్ కేంద్రాలను శిక్షణఐపిఎస్ అధికారి చిత్తరంజన్ పోలింగ్ సరళిని పరిశీలించారు. మండలంలో యువ ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా మండలంలో 75% పోలింగ్ జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.


చిన్నచింతకుంట: పోలింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్న శిక్షణ ఐపిఎస్


చిన్నచింతకుంట: ఓటును వినియోగించుకునేందుకు క్యూ లైన్‌లో నిల్చున్న ఓటర్లు


జడ్చర్లలో ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు


జడ్చర్లలో ఓటు హక్కు వినియోగించుకున్న పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, ఓటర్లు

# వనపర్తి జిల్లాలో శాంతియుతంగా ఎన్నికలు

### వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్

**వనపర్తి ప్రతినిధి మే 13 ప్రభాతవార్త :** మర్రికుంటలోని 165/78 పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్. ప్రతి ఒక్కరిని ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి లో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు వనపర్తి జిల్లాలో శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ధన్యవాదాలు తెలిపారు . వనపర్తి జిల్లాలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 6 గంటలకు సమాప్తం అయినట్లు తెలిపారు . జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు సైతం పారదర్శకంగా తమ ఓటును వినియోగించుకున్నందుకు అభినందనలు తెలిపారు. వనపర్తి జిల్లాలో సాయంత్రం 6.గంటల వరకు దాదాపు 66.56 శాతం ఓట్లు పోల్ అయ్యాయని పూర్తి ఓటరు టర్నౌట్ రేపటి వరకు ప్రకటించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లా ఓటర్లు ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉంచుతూ స్ఫూర్తిదాయకంగా తమ ఓటు హక్కునువినియోగించుకోవడం జరిగిందని అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో తమ వంతు బాధ్యతలు నిర్వర్తించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.


ఓటు హక్కు వినియోగించుకుంటున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ సజావుగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహణ పూర్తి తర్వాత ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను నాగర్‌కర్నూల్ పట్టణంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌కు తరలించి అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపర్చనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావులు పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు, భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఎన్నికల సమాచారంఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. రిసెప్షన్ సెంటర్‌కు చేరుకున్న అధికారులకు భోజన వసతి కల్పించారు.


కమాండ్ కంట్రోల్ రూం నుంచి పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్


ఓటు వేసిన సిరాను చూయిస్తున్న వృద్ధ మహిళలు


రిసెప్షన్ సెంటర్‌లో భోజనం చేస్తున్న రీసివింగ్ మహిళా అధికారులు

## కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ


ఎన్నికల పోలింగ్ సరళిని కంట్రోల్‌రూమ్ నుండి పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

**మక్తల్, మే 13 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీత సమయానికి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రయను కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష, ఎస్పీ గౌతమ్ అసిస్టెంట్ ట్రైనీ గరిమాలు పరిశీలించారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్న ఎమ్మెల్యే


ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్, మే 13 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం కేంద్రం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల బూత్ నం 161 లో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారి శాసన సభ్యుని హోదాలో ఓటు హక్కును వినియోగించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.

### ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు హృదయపూర్వక కృతజ్ఞతలు



పార్లమెంట్ ఎన్నికల్లో గత మూడు నెలలుగా రాత్రనక, పగలనక ఎర్రటి ఎండలో కంటిమీద కునుకు లేకుండా అహర్నిశలు కష్టపడి పని చేసిన మక్తల్ నియోజకవర్గ ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పేరు పేరున నా హృదయ పూర్వక అభినందనలు తెలుపు తున్నానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. మీరం దరూ ఇలాగే ముందు జరగబోయే ఎన్నికల్లో కలిసి కట్టగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగ స్వా ములు కావాలని మనసారా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అన్నారు.


రంగారెడ్డిగూడలో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి దంపతులు


ఓటు హక్కు వినియోగించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి దంపతులు


జడ్చర్లలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి


మహబూబ్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు

# పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ సరళిని జిల్లా రిటర్నింగ్ అధికారి, సాధారణ ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. మహబూబ్‌నగర్ నూతన కలెక్టరేట్ కార్యాలయంలో సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ వెబ్ కాస్టింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ ఆలస్యం జరగకుండా సమయానుకూలంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంట్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల్లో ఎంపీ అభ్యర్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో..**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా ముగిసింది. ఉదయం 7 గం.ల నుంచి సాయంత్రం 6 గం.ల వరకు పోలింగ్ నిర్వహణ, ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎంలను నాగర్‌కర్నూల్ పట్టణంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌కు తరలించి అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని ఆయన అభినందించారు.








మహబూబ్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ దంపతులు


జడ్చర్లలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్


ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దంపతులు


జడ్చర్లలో పోలింగ్ స్లిప్‌లను ధ్రువీకరిస్తున్న సిబ్బంది, ఏజెంట్లు